

సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం 24 జూన్ 2025 5 పేజీలు




## నియోజకవర్గం అభివృద్దే

# ధ్యేయంగా పనిచేస్తున్నాం

**-రాబోయే రోజుల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుక వెళ్ళుతా..**

**-ఎమ్మెల్యే మదన్మోహన్**

**సూర్య,లింగంపేట్**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు.ఆయన సోమవారం లింగం పేట్ మండలంలోని అన్నారెడ్డిపల్లి, బాయంపల్లి, లింగంపేట్ గ్రామాలను సందర్శించి అభివృద్ధి పనులు ప్రారంభించారు. బాయంపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం,





లింగంపేట్ మండల కేంద్రంలో కోటి రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు,90 లక్షల నిధులతో అన్నారెడ్డి పల్లి నుండి పోతాయిపల్లి రోడ్డు బ్రిడ్జి నిర్మాణం పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెల్లలోనే మన నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజరైన విషయాని గుర్తు చేశారు. పోతాయిపల్లి గ్రామ ప్రజల (మిగతా 2లో)

## డబ్బు కోసం

# కొడుకు ఘాతుకం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటకుర్దు గ్రామంలో గైక్వాడ్ చంద్రకళ (60) అనే మహిళ హత్యకు గురయ్యారు. ఈ సంఘటన సోమవారం ఉదయం వెలుగు చూసింది. సమాచారం అందుకున్న బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి సంఘటన స్తలానికి చేరుకొని విచారణ చేపట్టారు. స్తానికుల ద్వారా సమాచారం సేకరి స్తున్నారు. ఆదివారం రాత్రి చంద్రకళను గొడ్డలితో నరికి హత్య చేసినట్టు అనుమానిస్తున్నారు. చంద్రకళకు ఇద్దరు కొడుకులు, కూతురు కాగా వారందరికి పెళ్ళిళ్ళు కాగా వారు మహారాష్ట్రలో జీవిస్తుండగా ఆమె ఒంటరిగానే ఉంటున్నట్టు (మిగతా 2లో)

## 2,68,056 మంది రైతుల ఖాతాలలో

# రూ. 310.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద సోమవారం వరకు జిల్లాలోని 2,68,056 మంది రైతుల ఖాతాలలో రూ. 310.43 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం - 2025 సీజన్‌కు సంబందించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,510 మంది రైతులకు రూ. 326.07 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల (మిగతా 2లో)



## వికసిత్ భారత్ లక్ష్యంగా

# బిజెపి పనిచేస్తుంది

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షాతన నగరంలో సందీప్ గార్డెన్‌లో నిర్వహించిన ఇందూర్ అర్బన్ నియోజకవర్గ కార్యశాలకు ముఖ్య అతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ బాణాల లక్ష్మారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చిట్టచివరి పేదోనికి చేరాలన్న శ్యామ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్, వంటి మహనీయుల ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పార్టీ మోదీ నాయకత్వంలో పనిచేయడం జరుగు తుందని అన్నారు.కాంగ్రెస్ గత కుటుంబ (మిగతా 2లో)






## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా

# ప్రభుత్వ విద్యాసంస్థలు

**- వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య,బీర్కూర్**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో ముందడుగు వేస్తున్నాయని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు బీర్కూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల మరియు కళాశాలలో అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి విద్యార్థుల కొరకు 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించారు. పోచారం మాట్లాడుతూ సకల సౌకర్యాలతో తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ ముందుకు సాగుతుందని గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు దూసుకుపోతున్నాయని గతంలో, నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించానని రాబోయే రోజులలో మీరు కూడా ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని (మిగతా 2లో)




# జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టండిధైర్యం ఉంటే కబ్జాలను ఆపండి

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఎన్నికలు రాగానే ప్రజలు ప్రజాక్షేత్రం గుర్తొస్తాయి గత ఎన్నికల ముందు గుళ్ళు గోపురాలు తిరుగుతూ దేవుని పేరు చెప్పి ప్రజల మనోభావాలతో ఆడుకుంటూ అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలకు శఠగోపం పెట్టావు కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు గారు మీడియా సమావేశంఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ కుట్లో రాయి తీయనోడు ఏట్లో రాయి తీ స్తానన్న చందంగా ఉంది కామారెడ్డి ఎమ్మెల్యే పనితీరు కామారెడ్డి అభివృద్ధి చేయమంటే హైదరాబాద్ పోయి హైడ్రా గురించి మాట్లాడతావ్నీవు చేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయలేదు ఇంటి వద్ద న్యాయవాద బృందాన్ని ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన భూములను ఇప్పిస్తానని ప్రగల్భాలు పలికావు మరి ఎంతమందికి న్యాయం చేశావు దమ్ముంటే ముందు డిగ్రీ కాలేజ్ భూముల్లో జరిగిన కబ్జాల గురించి మాట్లాడు గ్రామ గ్రామాన వాడ వాడ ఫిర్యాదుల పెట్టెను పెట్టావు ఎంతమంది ఫిర్యాదు చేశారు ఎంతమందికి న్యాయం చేసావు అభివృద్ధి జరుగుతుంటే సహించలేక ప్రోటోకాల్ జగడం మొదలుపెట్టావ్ మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నావు అభివృద్ధి చేతకాని ఎమ్మెల్యే మాటలతో అభివృద్ధి చేస్తా అంటే కుదరదు నిధులతో అభివృద్ధి చేయాలిఅకాల వర్షాలకు కామారెడ్డి పట్టణం అతలాకుతలమైతే కనీసం వారినిపలకరించిన పాపాన పోలేదు నీవు గెలిచి 18 నెలలు గడుస్తున్నాయి కేంద్ర నిధులు అయితే తేలేదు రాష్ట్ర నిధులు తీసుకువచ్చి కామారెడ్డి ని అభివృద్ధి చేస్తామంటే దానిపై ఫిర్యాదులు చేస్తూ అడ్డుకుంటున్నావు నీ సొంతగా 150 కోట్ల నిధులు తెచ్చి చేస్తానన్న అభివృద్ధి ఏదిఇప్పటివరకు ఎన్ని కల్లాలు కట్టావు. ఎన్ని మోడల్ స్కూల్ కట్టావు. ఎన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టావు. క్రీడాకారుల కోసం ఎన్ని స్టేడియాలు కట్టావు. నీ ఉపాధి శిక్షణ కేంద్రం ఎక్కడ ఉంది. రైతు సేవ కేంద్రాలు ఎక్కడ. కె.పి రాజారెడ్డి ఫౌండేషన్ నిధులతో అభివృద్ధి చేస్తా అన్నావ్ దేశ విదేశాలలో ఉన్న దాత లతో నిధులు సమకూర్చి నువ్వు అభి వృద్ధి పడ్డావా నియోజకవర్గమైతే నీవల్ల అభివృద్ధి కాలేదుమళ్లీ ఇప్పుడు స్థానిక ఎన్నికలు దగ్గర పడటంతో మళ్లీ సెంటిమెంట్తో గ్రామ గ్రామాన తిరు గుతూ గుళ్ళ పేరుతో మోసం చేద్దాం అంటే ప్రజలు ఎవరు కూడా నిన్ను నమ్మే స్థితిలో లేరురాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినహామీలను నిలబెట్టు కుంది స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతుందిఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి. పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్ర కరణ్ రెడ్డి .పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్. గూడెం శ్రీనివాస్ రెడ్డి. భీమ్ రెడ్డి. సుతారి రమేష్. అనంత రెడ్డి. యాదవ రెడ్డి.రెడ్డి పేట నర్సా గౌడ్.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్. ఐరేని సందీప్. రాజా పాల్గొన్నారు.

## నిజామాబాద్ కు ఈ నెల 29న కేంద్ర మంత్రి అమిత్ షా రాక

### - ఎంపీ ధర్మపురి అరవింద్

**సూర్య - మోపాల్**




జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లాకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 29న రానున్నట్లు ఎంపీ ధర్మ పురి అరవింద్ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించే రైతు సమ్మేళన కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. సోమవారం జిల్లా కేంద్రం లో బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అర్బన్ ఎమ్మెల్యే దాన్ పాల్ సూర్యనారాయణ తో కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడా రు.రైతుల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు పునాది అని ఎంపీ తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్న ట్లు ఎంపీ తెలిపా రు. అనంతరం దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ చేసిన అనంతరం కాంటెశ్వర్ లోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించే రైతుల సమ్మేళన కార్యక్రమములో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొననున్న ట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు.

## అశోక్ తేజ కు తాను రచించిన పుస్తకాలను అందజేసిన గఫూర్ శిక్షక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రముఖ సినీ గేయ రచయిత జాతీయ ఉత్తమ గీత రచయిత పురస్కార గ్రహీత సుద్దాల అశోక్ తేజ కు కామారెడ్డికి చెందిన ప్రముఖ కవి తె రవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ తాను రచించిన రచనలు ధైర్య కవచం యుద్ధగీతం పుస్తకా లను ఆత్మీయంగా అందజేశారు. ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో సాయంత్రం 6 గంటలకు ప్రముఖ కవి గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ చలన కాంక్ష పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజ అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ సుద్దాల అశోక్ తేజ ను కలిసి తన పుస్తకాలను అందజేశారు. సినిమా పాటలు కవిత్వం గురించి చర్చించారు. కవిత్వ పుస్తకాలు బాగున్నాయని అశోక్ తేజ గఫూర్ శిక్షక్ ను అభినందించారు. కౌడి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డికి ఘనంగా సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామాకం అయిన బద్దం ఇంద్ర కరణ్ రెడ్డినీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు కామారెడ్డి నియోజకవర్గ మండల అధ్యక్షులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన ఏఐసీసీ నాయకులకు పిసిసి నాయకులకు ప్రత్యేకంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారికి ధన్యవాదాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల గెలుపు కోసం కష్టపడతానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్. గూడెం శ్రీనివాస్ రెడ్డి. భీమ్ రెడ్డి. సుతారి రమేష్. అనంత రెడ్డి. యాదవ రెడ్డి.రెడ్డి పేట నర్సా గౌడ్.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్. ఐరేని సందీప్. రాజా గౌడ్. అబ్ర బోయినా స్వామి. తిరుమల గౌడ్. లక్కపతిని గంగాధర్. పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### - కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

**సూర్య- బిక్కనూర్**



రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా ఇటీవల నియమితులైన బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా నాయ కులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లా డుతూ తనపై నమ్మకంతో ఏఐసీసీ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నియ మించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండ లాల అధ్యక్షులు భీమ్ రెడ్డి, నౌషీలాల్,పండ్ల రాజు, అనంత రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి,సుతారి రమేష్,యాదవ రెడ్డి, నర్సాగౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, రాజాగౌడ్, తిరుమల గౌడ్,లక్కపత్ని గంగాధర్ తదితరులు ఉన్నారు.

## నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలని ఇందిరమ్మ ఇండ్లు

### -మాజీ ఎంపీపీ రేఖ సుదర్శన్

**సూర్య- బిక్కనూర్**



నిరుపేదలు ఆత్మ గౌరవంతో బతకా లని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయిస్తుందని, మాజీ ఎంపీపీ బల్యాల రేఖ సుదర్శన్ చెప్పారు. సోమవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసి, ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు త్వర త్వరగా ఇండ్లను నిర్మిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహే ష్ గౌడ్, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు డు అందే దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దుంపల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు, నాయకులు మద్దూరి రవి లబ్ధిదారులు ఉన్నారు

## ఎస్బిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య- బాన్సువాడరూరల్**




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్, రెడ్ క్రాస్ సొసైటీ సహకా రంతో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో యువ కులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 101 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగాఆర్ఎంవో సుజాత మాట్లాడుతూ, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాన్సువాడ శాఖను అభినందించారు. రక్తదానం వల్ల మరొకరి ప్రాణాన్ని కాపాడిన వారవుతారని ఆమె అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ సునీల్, ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ గౌడ్, భాస్కర్ రావు, గోపి, బ్లడ్ బ్యాంక్ పిఆర్ఓ ఆనంద్, ల్యాబ్ టెక్నీషియన్లు రాఘవేందర్, ఎబినైజార్,సూర్యకాంత్, శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు శ్రీనివాస్ చౌదరి, మహిపాల్, కృష్ణ స్వామి, స్వామి, మోహన్ రావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**సూర్య- బిక్కనూర్**



నేడు మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మొదటగా రామేశ్వర్ పల్లి, తిప్పాపూర్, మోటాట్ పల్లి, మల్లు పల్లి, బాగిర్తిపల్లి, ఇసన్నపల్లి, పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో కుల సంఘాల భవనాలను ప్రారంభిస్తారని, మండల పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు

## వర్షాల కోసం సిద్ధరామేశ్వరుడికి జలాభిషేకం



**సూర్య- బిక్కనూర్**

వర్షాకాలం ప్రారంభమైన నుండి వర్షాలు కురవక దుక్కులు దున్ని విత్తనాలు వేసిన ఎండిపోతున్నాయని, వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని గుర్జాకుంట గ్రామ రైతులు సోమవారం మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామునే రైతులు స్వచ్ఛమైన జలాలను తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. స్వామివారు కటాక్షించి వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నట్లు గ్రామ రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బలిదాన్ దివస్ లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి ఘనంగా నివాళులు

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్**

**- లింగారెడ్డి పెట్ 11వార్డ్ లో మొక్కలు నాటిన జిల్లామహిళా మోర్చా అధ్యక్షురాలు మ్యాతరి సుజాత శ్రీనివాస్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షులు ఆగల్ దివిటీ రాజేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మ్యాథరి సుజాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ ను పురస్కరించుకొని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు ఘనంగా అర్పించారు అనంతరం పట్టణ కేంద్రంలో పదోవ (10)వార్డు, పదకొండవ(11) వార్డులోనీ లింగారెడ్డిపేట్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆగల్ దివిటీ రాజేష్





మాట్లాడుతూ కోవిడ్ సమయంలో సూక్ష్మ చిన్న, మధ్య తరహా సంస్థల వ్యాపారాలకు ఆత్మ నిర్బర్ భారత్ ద్వారా రూ,29.8 లక్షల కోట్ల రూపాయలు విడుదల చేశారని అన్నారు, అనంతరం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మ్యాటర్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్టికల్ 370 , 35 ఏ ను రద్దు చేయడం ద్వారా భారత రాజ్యాంగ వ్యవస్థలో పూర్తిగా భాగమైన జమ్ము కాశ్మీర్, మిషన్ ఇంద్ర ధనుష్ ద్వారా 5.4 కోట్లకు పైగా పిల్లలకు 1.3 కోట్లకు పైగా గర్భిణీ స్త్రీలకు 12 వ్యాధులకు టీకాలు అందించారు, భారత్ కు కొత్త వేగాన్ని ఇస్తున్న ఢిల్లీ మీరట్ రాపిడ్ రైలు చినాబ్ పై ప్రపంచంలో నే ఎత్తైన రైల్వే వంతెన ను నిర్మించినట్లు తెలిపారు , గొప్ప, గొప్ప ప్రాజెక్టు లు నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమ ంలో బిజెపి రాష్ట్ర నాయకులు మర్రి, బాలకిషన్. పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ నక్క గంగా ధర్. ప్రధాన కార్యదర్శి కుచులకంటి, శంకర్, శ్రీను. ఉపాధ్యక్షులు, వంగపల్లి కాశీనాథ్.అల్లం, స్వరూప. కార్యదర్శులు బంజేపల్లి, శివకుమార్. మామిడి, రమేష్. కోశాధికారి, గజానంద్. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, సుజాతా శ్రీనివా స్ మాజీ, ఎంపీపీ నక్క గంగాధర్. బిజెపి సీని యర్ నాయకులు కొవ్వూరి బాలరాజ్, ప్యాలాల, రాములు, కుర్మ మల్లయ్య , చాకలి సత్యం, హరి కృష్ణ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా బలిదాన్ దివాస్

**-మొక్కలు నాటిన బిజెపి నాయకులు**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని సోమవారం బలిదాన్ దివాస్ ను ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ ఆధ్వర్యం లో బిజెపి పార్టీ నాయకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జంబి హనుమాన్, పెద్దమ్మ ఆలయాల వద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కార్య వర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచ ందర్,బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వడ్ల ఎల్లేషం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాజారాం బాలయ్య,కిసాన్ సంగ్ లింగంపేట అధ్యక్షుడు చేపూరి పోశెట్టి,బిజెపి మండల కోశాధికారి చేపురి వంశీకృష్ణ,బిజెపి లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు తిరుమల నరేష్, భూత అధ్యక్షుడు బొల్లు గణేష్,మహేష్ పాల్గొన్నారు.

## బస్వాపూర్ లో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని బస్వాపూర్ గ్రామం లోని హరిజనవాడలో విద్యుత్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ సలహాదారు చెరువు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు వెంకన్నగారి బాగారెడ్డి చెప్పారు. సోమవారం విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్ ను కలిసి సమస్యను వివరించారు. వెంటనే గ్రామానికి ఇంచార్జ్ లైన్ మెన్ ను నియమిస్తున్నట్లు ఆయన చెప్పారు. రెండు రోజుల్లో విద్యుత్ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, పార్టీ సీనియర్ నాయకుడు రామగళ్ళ బాబు ఉన్నారు

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో అమర్ ప్రసాద్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని నిజాం సాగర్, మాగి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవ సాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్ ఆదివారం తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నిల్వలను, దుకాణాల్లోనే రికార్డుల ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలన్నారు.. విత్తనాలను ఎరువులను కొన్న రైతులకు రసీదులు తప్పకుండా ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు. స్టాక్ వివరాలను దుకాణంలోని బోర్డులపై ప్రతిరోజు రాయలన్నారు.

## కొత్తగా ఎన్నికైన గ్రామ సంఘాల పదాధికారులకు శిక్షణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల సమైక్యా కార్యాలయంలో సోమవారం కొత్తగా ఎన్నికైన గ్రామ సంఘాల పదాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రామ సంఘాలలో నిర్వహించవలసిన బాధ్యతలు, విధులు, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం, బ్యాంకు లింకేజ్, ఎంటర్ ప్రైజ్, శ్రీనిధిలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములుగా పదాధికారులు ఎలా పనిచేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుధాకర్, TOTలు సంగీత, పుష్పలత, సీసీలు శ్రీనివాస్, సాయిలు, బాగయ్య, రమేష్, స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

**సూర్య ఏర్గట్ల**



నిజాంబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని బట్టపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం పంచాయతీ ఏఈ భట్టాచార్య,స్థానిక గ్రామకమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కలసి భూమి పూజ నిర్వహించారు. 20 లక్షల రూపాయల తో ఈ భవన నిర్మాణం జరుగుతుందని ఏఈ భట్టాచార్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు నూకల గంగాధర్,పెద్దసాగర్, రైతు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలె శ్రీనివాస్, రఫీ మాజీ సర్పంచ్ కట్కం సాగర్ రెడ్డి, గ్రామస్తులు దయానంద్, మాస్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి పాల్గొన్నారు.

## అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణం లో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల విద్యాధికారి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా పట్టణంలో విద్యాసంస్థలు వెలబడుతున్నాయని, అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల పేద విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ పటేల్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బాన్సువాడ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పైడిమల్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొనాల గంగారెడ్డి, లక్ష్మారెడ్డి, హరి, సాయి కిరణ్, ప్రసాద్, చిరంజీవి, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి బదిలీ వేటు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**







కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి పై బదిలీ వేటు పడింది అయినను ఐజిపి కార్యాలయానికి అటాచ్ చేశారు. నూతన సిఐ గా వెయిటింగ్ లో ఉన్న బి నరహరిని కామారెడ్డి పట్టణ సిఐగా నియమించారు ఆయన గతంలో నిజాంబాద్ నగర సిఐగా పనిచేశారు కొద్ది నెలలుగా వెయిటింగ్ లో ఆయనకు తాజాగా ఇక్కడ పోస్టింగ్ ఇచ్చారు. కాగా చంద్రశేఖర్ రెడ్డి పై పలు ఆరోపణలు ఉండడంతో బదిలీ వేటుపడినట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసిన ఉన్నతాధికారితో పాటు అధికారులతో సన్నిహితంగా ఉన్న ఆయన ఆ సమయంలో పలు సెటిల్మెంట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటినుంచి ఈయన బదిలీపై ప్రచారం జరిగింది. దీంతో ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండా ఐజిపి కార్యాలయానికి అటాచ్ చేసినట్లు సమాచారం.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**- అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 217 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ కు వెళుతూ అనంత లోకానికి

**సూర్య- నవీపేట్:**



హాస్టల్ లో ఉంటూ ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని తల్లిదండ్రులు కన్న కలలు తీరకుండానే తిరిగిరాని లోకానికి వెళ్ళి పోయిన ఇంటర్ విద్యార్థిని. స్థానికుల సమాచారం మేరకు బినోల గ్రామానికి చెందిన బైండ్ల గంగాధర్ గత కొంతకాలంగా ఫర్టిలైజర్ దుకాణం నడిపిస్తూ నవీపేట్ లో నివాసం ఉంటున్నాడు. సోమవారం తన కూతురు తేజస్విని(16) జిల్లా కేంద్రంలో గల ప్రైవేట్ హాస్టల్లో ఉంచి ఇంటర్ చదివించడానికి తన బైక్ పై తీసుకొని బయలుదేరిన కొద్దిసేపటికే బాసర రహదారిపై వేగంగా వచ్చిన లారీ ఢీకొని వెనుక చక్రాల కింద పడి తల పగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామంలో విషయం తెలి యడంతో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

## వర్షాల కోసం సిద్ధరామేశ్వరుడికి జలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**

వర్షాకాలం ప్రారంభమైన నుండి వర్షాలు కురవక దుక్కులు దున్ని విత్తనాలు వేసిన ఎండిపోతున్నాయని, వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని గుర్జకుంట గ్రామ రైతులు సోమవారం మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామునే రైతులు స్వచ్ఛమైన జలాలను తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. స్వామివారు కటాక్షించి వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నట్లు గ్రామ రైతులు తెలిపారు.

## నూతన హంగులతో ప్రారంభానికి సిద్ధమైన మోడల్ బస్టాండ్‌ను

## నేడు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మదన్మోహన్ చేతుల మీదుగా ప్రారంభం..!

### - సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్..!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణానికి కొత్త కళ వచ్చింది. హైటెక్ హంగులతో, సకల సౌకర్యాలతో కొత్త మోడల్ బస్టాండ్ రెడీ అయ్యింది. బస్టాండ్లో కాలు పెట్టిన ప్రయాణికులకు కొత్త అనుభూతి కలిగించేలా బస్టాండ్ను డిజైన్ చేశారు. కొత్త బస్టాండ్ను నేడు మంగళవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభిచేందుకు ఆర్టీసీ అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సొసైటి వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ సోమవారం సాయంత్రం సూర్య మేజర్ న్యూస్ తో తెలిపారు ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నూతన హంగులతో బస్టాండ్ నిర్మాణం పూర్తిచేశారు ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నూతనమోడల్ బస్టాండ్ నిర్మించడం జరిగిందని, త్వరలోనే వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం అందుబాటులోకి తేవడంలో



ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎంతో కృషి చేశారనీ పేర్కొన్నారు. అందుకు తగ్గట్టుగానే మంగళవారం బస్టాండ్ ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని ఎల్లారెడ్డి బస్టాండ్ ప్రాంగణం నుంచి హైదరాబాద్, నిజామాబాద్, బోధన్, మెదక్ కామారెడ్డి, బాన్సువాడ, పిట్లం, నారాయణఖేడ్ తదితర ప్రాంతాలకు రోజు వందలాది మంది ప్రయాణికులు తమ ప్రయాణాలను ఆర్టీసీ బస్సుల ద్వారా చేస్తూ ఉంటారని వారికి ఇకనుంచి ప్రయాణం సుగుమంగా మారిందని తెలిపారు నిధులు కేటాయింపు, డిజైన్ విషయంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు నాలుగున్నర కోట్ల మేర ఎస్డిఎఫ్ నిధులతో ఆగస్టు 2023 లో నూతన బస్టాండ్ పునర్నిర్మాణ పనులకు అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. బస్టాండ్ పునర్నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ.. నిధుల లేమితో సదరు కాంట్రాక్టర్ బస్టాండ్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రత్యేక చొరవ తీసుకొని.. నిలిచిన కాంట్రాక్టర్ బిల్లులను



మంజూరు చేయించి.. బస్టాండ్ ఆధునీకరణ పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించి వాటిని పూర్తి అయ్యేలా నిరంతరం పర్యవేక్షించారు. ప్రస్తుతం ఈ మోడల్ బస్టాండు ను ప్రారంభానికి సిద్ధంగా ఉంది. బస్టాండ్ ప్రాంగణంలో విశాలవంతమైన సిసి రోడ్ పనులు కొలిక్కి వచ్చాయి. ప్లాట్ ఫామ్ లు.. మంచినీటి సౌకర్యం, స్థానికుల కోసం షాపింగ్ కాంప్లెక్స్. ప్రయాణికుల కోసం మరుగుదొడ్లు తదితర పనులు పూర్తయ్యాయి. అని అన్నారు నేడు మంగళవారం నూతన మోడల్ బస్టాండ్ ను పూర్తిస్థాయిలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ అధికారులు సైతం కృషి చేశారు. త్వరితగతిన బస్టాండ్ పునర్నిర్మాణ పనులు జరిగేలా ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రయాణికులు, ఎల్లారెడ్డి పట్టణ వాసుల తరపున ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గాదె తిరుపతి , కాంగ్రెస్ మైనార్టీ యువ నాయకులు అజర్, పాషా, పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో అడ్మిషన్ల కొరకు విద్యార్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సన్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రాంత హకీంపేట లోని క్రీడ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ల కొరకు ఎంపిక ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, %వాాాా+%, తెలంగాణ వారి ఆదేశాల అనుసారము తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్, ప్రాంతీయ క్రీడ పాటశాల, కరీంనగర్ మరియు ఆదిలాబాద్ లో 20 బాలురు మరియు 20 బాలికలు చొప్పున 2025-26 సంవత్సరానికి గాను నాల్గవ (%×ు%) తరగతిలో ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో తొమ్మిది రకాల క్రీడ పోటీలు నిర్వహించి ఉత్తమమైనటువంటి పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలలో ఒకటి మరియు రెండవ జూలై రోజున అకీంపేట్ స్కూల్, హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తారని తెలిపినారు. రాష్ట్ర స్థాయిలో కూడా మన జిల్లా బాలురు బాలికలు ఉత్తమ ప్రతిభ చూపించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఇందిరాగాంధీ స్టేడియంలో మొక్కలు నాటినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి, తాసిల్దార్ కామారెడ్డి, %వా+ఖీ% సెక్రెటరీ హీరలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ధర్మపురి హిల్స్ కాలనీని సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్ కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. గతంలో అసైన్మెంట్ భూములను పంపిణీ చేసిన లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన నివేశన స్థలాలలో లబ్ధిదారులే నివాసం ఉంటున్నారా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. లబ్ధిదారులుగా కొనసాగుతున్న వారి పట్టా సర్టిఫికెట్లను తెప్పించుకుని, అవి అధికారికంగా జారీ చేసినవేనా లేక నకిలీవా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధర్మపురి హిల్స్ కాలనీలో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నాయి, ఎంత మందికి ఇప్పటివరకు ఇళ్ళ మంజూరీలు లభించాయని వార్డు ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిలో అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం తెలుపబడిన 26 మంది లబ్ధిదారులు వెంటనే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలన్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని మాజీ కార్పొరేటర్ హారూన్ కలెక్టర్ దృష్టికి తేగా, అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ళ నిర్మాణాల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెస్తే, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం తరపు నుండి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు, నార్త్ తహసిల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

## చిన్నారి అదృశ్యం..కేసు నమోదు

**సూర్య మాక్లూర్**



చిన్నారి అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని ధర్మోర గ్రామానికి చెందిన ఈర్నాల లక్ష్మీ తండ్రి ఈర్నాల సాయిలు (11) మూడు నెలల క్రితం ఇంటి నుండి బయటికి వెళ్ళి తిరిగి రాలేదు. లక్ష్మీ వాళ్ల అమ్మ నాల్గు సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది. చిన్నారి లక్ష్మీ అప్పుడప్పుడు భిక్షాటనకు వెళ్లి నాల్గు,ఐదు రోజులు బంధువుల ఇంటికి వెళ్ళి తిరిగి వచ్చేది. రోజు మాదిరిగానే బయటికి వెళ్ళింది అనుకొని, తిరిగి ఇంటికి రానందున కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తక్షణమే గుర్తించాలి

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలంలోని హాసా కొత్తూర్ గ్రామంలో జనవా శంలో ప్రమాదకరంగా మరియు శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తక్షణమే గుర్తించి వాటిని చదును చేయాలనీ ముందస్తు వర్షకాలం కావడంతో అలాంటి ఇండ్లలో జనవాసం ఎవరు లేకపోవడంతో లోపల మొత్తం పిచ్చి మొక్కలు ఎపుగా పెరిగి వాటితో దోమలు,విష పురుగులు చుట్టూ పక్కన ఉన్న ఇండ్ల వాళ్ళకి చేరి ముక్యంగా చిన్న పిల్లలకి ఇబ్బందిగా మారి ప్రజలకు అనేక రోగాలకు దారి తీస్తుంది కాబట్టి అలాంటి ఇండ్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మాజీ వార్డ్ సభ్యులు మరియు గ్రామ యూత్ సభ్యుల యువకులు గ్రామపంచాయతీ సెక్రటరీ నర్సయ్యకి వినతి పత్రం జిపి వద్ద ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో సెక్రటరీ కూడా సానుకూలంగా స్పందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కుందరం శ్రవణ్(అడ్వాకేట్)గ్రామ ఆదర్శ సంఘం సెక్రటరీ మేకల క్రాంతి,పెద్ది సృజన్, గడ్డం హరీష్, పడాల మల్లేష్, కోటగిరి వెంకటేష్, మల్యాల అజయ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును పరామర్శించిన ఎన్నారై భాస్కర్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ను ఎన్నారై భాస్కర్ రెడ్డి సోమవారం పరామర్శించారు..గత పది పదిహేను రోజులుగా అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడి. ప్రస్తుతం అనారోగ్య సమస్యల నుండి కోరుకుంటున్న ఎమ్మెల్యేను పరామర్శించేందుకు అమెరికాలో నివసిస్తున్న నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన ఎన్నారై భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా ఆయన కోసం హైదరాబాద్‌కి వచ్చి ఎమ్మెల్యే నివాసంలో పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.. ఎమ్మెల్యే త్వరగా పూర్తిగా కోలుకొని జుక్కల్ నియోజకవర్గం తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతోపాటు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు సాయి పటేల్ లతోపాటు తదితరులు ఉన్నారు.

## అధికారులు జవాబీదారుగా పని చేయాలి

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ విక్టర్ ,లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 151 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.